BOOKLET (C)

## PART - I
## CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. A student of class X scored 20% marks in annual examination which is less than his abilities. It is an example for ......
   (1) Both poor and low achievement.
   (2) Poor achievement.
   (3) Low achievement.
   (4) Under achievement.

   ఒక పదవ తరగతి విద్యార్థి వార్షిక పరీక్షలో 20% మార్కులు సాధించాడు. అది అతని సామర్థ్యము కంటె తక్కువ. ఇది దీనికి ఉదాహరణ .....
   (1) అల్ప (Poor) మరియు నిమ్న (Low) సాధన.
   (2) అల్ప (Poor) సాధన.
   (3) నిమ్న (Low) సాధన.
   (4) తక్కువ (Under) సాధన.

2. Vygotsky's Socio-cultural theory suggests that a child's most important discoveries are guided by
   (1) parents only.
   (2) other children.
   (3) adults acting as tutors.
   (4) neither other children nor adults acting as tutors.

   శిశువు యొక్క అతి ముఖ్యమైన శోధనలకు వీరు మార్గదర్శకత్వం వహిస్తారని వైగాట్స్కీ సాంఘిక-సాంస్కృతిక సిద్ధాంతం సూచిస్తుంది.
   (1) తల్లిదండ్రులు మాత్రమే.
   (2) ఇతర పిల్లలు.
   (3) ట్యూటర్ల పాత్ర వహించే పయోజనులు.
   (4) ట్యూటర్ల పాత్ర వహించే పయోజనులు కాని పిల్లలు కాని కారు.

3. After teaching an initial lesson on addition of fractions, a teacher engages students in their first practice session. To help the students to master addition of fractions, the teacher's main role during the first practice session should be to ..........
   (1) reinforce the importance of learning the skill.
   (2) check students' understanding and provide feedback.
   (3) challenge students to take risks and attempt more difficult problems.
   (4) facilitate student collaboration and peer review.

   భిన్నాల సంకలన పాఠంను బోధించిన పిదప ఉపాధ్యాయుడు విద్యార్థులను మొదటి అభ్యాస సెషన్‌లో పాల్గొనజేశాడు. విద్యార్థులు భిన్నాల సంకలనంలో ప్రావీణ్యతను సాధించుటకు మొదటి అభ్యాస సెషన్‌లో ఉపాధ్యాయుడి పాత్ర
   (1) నైపుణ్యాల అభ్యసన ప్రాధాన్యతను పునర్బలనం చేయడం.
   (2) విద్యార్థుల అవగాహనను పరీక్షించి ఫీడ్ బ్యాక్‌ను అందించుట.
   (3) కఠినమైన సమస్యలు ప్రయత్నించే సాహసాన్ని చేయమని విద్యార్థులను సవాలు చేయుట.
   (4) విద్యార్థుల సహకారం మరియు సహ విద్యార్థుల సమాలోచనకు సదుపాయం కల్పించుట.

4. "A child with good speaking skills has very poor handwriting". This is suitable for explaining one of the following concepts.

(1) Inter class differences.
(2) Inter - individual differences.
(3) Inter - personal differences.
(4) Intra individual differences.

"బాగా మాట్లాడే నైపుణ్యం కలిగి, చేతి రాత బాగా లేని శిశువు" ఇది ఈ క్రింది వానిలో ఒక భావనను వివరించుటకు సరియైనది.

(1) వ్యక్త్యంతర తరగతి భేదాలు
(2) వ్యక్త్యంతర – వైయక్తిక భేదాలు
(3) వ్యక్త్యంతర – వ్యక్తిగత భేదాలు
(4) వ్యక్త్యంతర్గత వైయక్తిక భేదాలు

5. In order to develop the social development among the learners, teachers should know the ......

(1) Personal interests of the learners.
(2) Physical development of the learners.
(3) Learners in all their aspects.
(4) Performance of the learners.

అభ్యాసకులలో సాంఘికాభివృద్ధిని పెంపొందించుటకు ఉపాధ్యాయుడికి తెలిసి ఉండవలసినది .....

(1) అభ్యాసకుల వ్యక్తిగత అభిరుచులు.
(2) అభ్యాసకుల శారీరకాభివృద్ధి.
(3) అభ్యాసకులకు చెందిన అన్ని అంశాలు.
(4) అభ్యాసకుల నిష్పాదన.

6. Participation of the learner in the enquiry based learning is ....

(1) active.
(2) passive.
(3) either passive or active.
(4) dependent.

పరిశోధనాధార అభ్యసనలో అభ్యాసకుని భాగస్వామ్యం ఇలా ఉంటుంది.

(1) క్రియాత్మకంగా.
(2) నిష్క్రియాత్మకంగా.
(3) నిష్క్రియాత్మకంగా లేదా క్రియాత్మకంగా.
(4) పరాధీనంగా.

7. Non-verbal intelligence test can be used for ......

(1) all irrespective of age.
(2) illiterates only.
(3) children only.
(4) literates and illiterates.

శాబ్దికేతర ప్రజ్ఞా పరీక్షను వీరికి ఉపయోగించవచ్చును.

(1) వయసుతో సంబంధం లేకుండా అందరికి.
(2) నిరక్షరాస్యులకు మాత్రమే.
(3) పిల్లలకు మాత్రమే.
(4) అక్షరాస్యులకు మాత్రమే.

8. The correct statement among the following in relation to memory is ......
(1) Recognition is exactly double of recall.
(2) Recall is greater than recognition.
(3) Recognition is greater than recall.
(4) Recall and Recognition are equal.

స్మృతికి సంబంధించి, ఈ క్రింది వానిలో సరియైనది.
(1) గుర్తింపు పునఃస్మరణకు సరిగ్గా రెండింతలు ఉంటుంది.
(2) గుర్తింపు కంటె పునఃస్మరణ మిన్న.
(3) పునఃస్మరణ కంటె గుర్తింపు మిన్న.
(4) పునఃస్మరణ, గుర్తింపు సమానం.

9. The Right of children to Free and Compulsory Education Act, 2009 is applicable to the ....
(1) whole of India except the State of Kerala.
(2) whole of India.
(3) whole of India except Union Territories.
(4) whole of India except the State of Jammu & Kashmir.

ఉచిత, నిర్బంధ బాలల హక్కు విద్యా చట్టం - 2009 వర్తింపు ......
(1) కేరళ రాష్ట్రంను మినహాయించి భారతదేశం మొత్తానికి.
(2) భారతదేశం మొత్తానికి.
(3) కేంద్రపాలిత ప్రాంతాలను మినహాయించి భారతదేశం మొత్తానికి.
(4) జమ్ము-కాశ్మీరును మినహాయించి భారతదేశం మొత్తానికి.

10. A class room teacher is interested to study "the influence of the study habits of the children on their achievement". In this study "achievement of the children" is ....
(1) Dual variable
(2) Interference variable
(3) Independent variable
(4) Dependent variable

ఒక తరగతి గది ఉపాధ్యాయురాలు "పిల్లల అభ్యసన అలవాట్లు - వారి సాధనపై చూపే ప్రభావము" ను అధ్యయనం చేయుటకు ఆసక్తి కనబరిచినారు. ఈ అధ్యయనములో "పిల్లల సాధన" .....
(1) ద్వి చరం
(2) జోక్య చరం
(3) స్వతంత్ర చరం
(4) పరతంత్ర చరం

11. An example of classical conditioning is .......
(1) Dogs learn helplessness from electric shocks.
(2) Rat presses lever for delivery of food.
(3) Dog learns to salivate on hearing bell.
(4) Pigeon peeps at key for food delivery.

సాంప్రదాయక నిబంధనానికి ఉదాహరణ ......
(1) విద్యుత్ ఘాతము నుండి కుక్కలు అసహాయతను నేర్చుకొనుట.
(2) ఆహారం కోసం ఎలుక మీట నొక్కుట.
(3) కుక్క గంట మోతకు లాలాజలాన్ని స్రవించటం నేర్చుకొనుట.
(4) పావురము ఆహారం విడుదల కోసం 'కీ' ని ముక్కుతో కొట్టుట.

**12.** A student of class VI is not able to decide between continuing or leaving the studies because the play and friends at school are attractive but teachers are not. The type of conflict the student is facing is .....

(1) Acceptance - Rejection
(2) Approach - Approach
(3) Approach - Avoidance
(4) Avoidance - Avoidance

ఆరో తరగతి చదువుచున్న విద్యార్థి పాఠశాలలోని ఆటలు, స్నేహితులు ఆకర్షణగా ఉన్నప్పటికి, ఉపాధ్యాయులు ఆకర్షణగా లేకపోవుట వలన చదువును కొనసాగించడమా లేదా వదిలివేయడమా అనేది నిర్ణయించుకోలేక పోతున్నాడు. విద్యార్థి ఎదుర్కొనే సంఘర్షణ రకం

(1) అనుమతించుట – నిరాకరించుట
(2) ఉపగము – ఉపగము
(3) ఉపగము – పరిహార
(4) పరిహార – పరిహార

**13.** A student of class VIII got habituated to study only to gain reward. This is an example for ...

(1) Operant conditioning theory.
(2) S-R conditioning theory.
(3) R-S conditioning theory.
(4) Both S-R & R-S conditioning theories.

ఎనిమిదవ తరగతి చదువుచున్న ఒక విద్యార్థి బహుమతి పొందుటకు మాత్రమే చదివేందుకు అలవాటు పడినాడు. ఇది దీనికి ఉదాహరణ

(1) కార్యసాధక నిబంధనా సిద్ధాంతం.
(2) S-R నిబంధనా సిద్ధాంతం.
(3) R-S నిబంధనా సిద్ధాంతం.
(4) S-R మరియు R-S నిబంధనా సిద్ధాంతాలు.

**14.** The period of development during which the child is in the dilemma of being a child or an adult. ......

(1) Adulthood
(2) Late childhood
(3) Adolescence
(4) Early childhood

పిల్లవాని వలెనా లేదా వయోజనుల వలె ఉండవలెనా అనే సందిగ్ధ స్థితిలో ఉండే శిశు వికాస దశ .....

(1) వయోజన దశ
(2) ఉత్తర బాల్య దశ
(3) కౌమార దశ
(4) పూర్వ బాల్య దశ

**15.** According to the National Curriculum Framework-2005, teaching is for .....

(1) Making child achieve above its abilities.
(2) Construction of knowledge.
(3) Preparing the students for examination.
(4) Providing the right knowledge to the students.

జాతీయ పాఠ్య ప్రణాళికా చట్టం – 2005 ప్రకారం బోధన ఉద్దేశ్యం .....

(1) శిశువు తన సామర్థ్యాల కంటె ఎక్కువగా సాధించునట్లు చేయడం.
(2) జ్ఞాన నిర్మాణం.
(3) విద్యార్థులను పరీక్షలకు తయారు చేయడం.
(4) విద్యార్థులకు సరియైన జ్ఞానంను అందించడం.

**16.** Self-paced learning is possible in ...
(1) Activity based learning
(2) Programmed instruction
(3) Whole class teaching
(4) Teaching in small groups

స్వయం వేగముతో అభ్యసించుట దీనిలో సాధ్యమౌతుంది.
(1) కృత్యాధార అభ్యసనం
(2) కార్యక్రమాయుత బోధన
(3) మొత్తం తరగతి బోధన
(4) చిన్న సమూహాలలో బోధన

**17.** Aptitude of a child in Mathematics and its general intelligence are very high, but its level of aspiration with regard to achievement is low.
The possibility of achievement in Mathematics of the child in relation to his abilities will be ......
(1) Unpredictable
(2) Low
(3) High
(4) Average

ఒక పిల్లవాని గణిత సామర్థ్యం మరియు ప్రజ్ఞ చాలా ఎక్కువ, కానీ ఆ పిల్లవానికి సాధన పట్ల ఉన్న కాంక్షా స్థాయి తక్కువ. ఈ పిల్లవాని సామర్థ్యాలతో పోల్చితే గణితంలో అతని సాధన ఇలా ఉంటుంది.
(1) ప్రాగుక్తీకరించలేము
(2) తక్కువ
(3) ఎక్కువ
(4) సగటు

**18.** When teaching children from non-English speaking families, it is correct to assume that .....
(1) Linguistically different children are educationally delayed.
(2) Children will give up their previous language/culture in order to adopt that of the new.
(3) Proficiency in one language can help in learning a second, so language skills will improve if children are encouraged to be bilingual.
(4) Nothing is lost when the child's language and culture are not reinforced at school because they will be maintained at home.

ఆంగ్లేతర భాషను మాట్లాడే కుటుంబాల నుండి వచ్చే పిల్లలకు బోధించునప్పుడు ఇలా భావించడం సరైనది.
(1) బహు భాషా పిల్లలు విద్యాపరంగా వెనుకబడి ఉంటారు.
(2) కొత్త దానిని అలవాటు చేసుకొనుటకు గాను పిల్లలు పూర్వభాషను/సంస్కృతిని వదిలి వేస్తారు.
(3) ఒక భాషలోని నైపుణ్యత రెండో భాషను నేర్చుకొనుటలో ఉపయోగపడుతుంది, కాబట్టి పిల్లలలో ద్విభాషను ప్రోత్సహించడం వల్ల భాషా నైపుణ్యాలు మెరుగవుతాయి.
(4) బడిలో పిల్లల భాషకు సంస్కృతికి పునర్బలనం అందించక పోయిన నష్టం లేదు, ఎందుకనగా అవి ఇంటి వద్ద పోషించబడతాయి.

**19.** Before taking up teaching there is a need to take up ..........

(1) Assessment for learning.

(2) Continuous and comprehensive evaluation.

(3) Assessment of learning.

(4) Assessment of interest.

బోధన చేపట్టుటకు ముందు దీనిని చేయవలసిన అవసరం ఉంది.

(1) అభ్యసన కొరకు అంచనా వేయుట

(2) నిరంతర సమగ్ర మూల్యాంకనం

(3) అభ్యసనను అంచనా వేయుట

(4) అభిరుచిని అంచనా వేయుట

**20.** When we say a child's thinking is less abstract than an adult's, we mean that .....

(1) Adults base their understanding of the world more on particular examples and tangible sensations.

(2) Children use more examples and generalizations.

(3) Children use more principles, but require fewer generalizations.

(4) Children use fewer generalizations, categories and principles.

వయోజనుల ఆలోచనల కంటె పిల్లల ఆలోచనలు తక్కువ అమూర్తంగా ఉంటాయనడంలో మన ఉద్దేశ్యము .....

(1) వయోజనుల ప్రాపంచిక అవగాహన ప్రత్యేక ఉదాహరణలు, స్పష్టమైన ఇంద్రియ జ్ఞానం ఆధారంగా ఉంటుంది.

(2) పిల్లలు ఎక్కువ ఉదాహరణలు, సాధారణీకరణాలను ఉపయోగిస్తారు.

(3) పిల్లలు ఎక్కువ సూత్రాలను ఉపయోగిస్తారు కానీ, వారికి తక్కువ సాధారణీకరణాలు అవసరమవుతాయి.

(4) పిల్లలు తక్కువ సాధారణీకరణాలను, వర్గీకరణాలను, సూత్రాలను ఉపయోగిస్తారు.

21. One of the following statements is true with regard to the memory and learning.

(1) Learning is dependent only on memory.

(2) Memory is hereditary and learning is related to environment.

(3) Memory and learning are interrelated.

(4) Each of it can happen in the absence of the other.

స్మృతి మరియు అభ్యసనమునకు సంబంధించి ఈ క్రింది వాక్యములలో సరియైనది.

(1) అభ్యసనం, స్మృతి పైన మాత్రమే ఆధారపడును.

(2) స్మృతి అనువంశికతకు మరియు అభ్యసనము పరిసరానికి సంబంధించినవి.

(3) స్మృతి, అభ్యసనము పరస్పర సంబంధమైనవి.

(4) రెండింటిలో ఒకటి లేకున్న ఇంకొకటి సంభవిస్తుంది.

22. Cause of learning disability .....

(1) Lack of knowledge among teachers and teacher educators.

(2) Organic and environmental factors.

(3) Poor teaching and teaching aids.

(4) Low mental ability.

అభ్యసన వైకల్యానికి కారణం .....

(1) ఉపాధ్యాయులలో, ఉపాధ్యాయ బోధకులలో జ్ఞానలేమి.

(2) ఆంగిక మరియు పరిసరాలు కారకాలు.

(3) అల్ప బోధన, బోధనోపకరణాలు.

(4) తక్కువ మానసిక సామర్థ్యం.

23. One of the following is essential for learning skills under the psycho-motor domain :

(1) Practice

(2) Creativity

(3) Reward

(4) High level of intellectual capacity.

మానసిక చలన రంగంలో నైపుణ్యములను అభ్యసించుటకు తప్పని సరిగా కావలసినది.

(1) అభ్యాసం

(2) సృజనాత్మకత

(3) బహుమానం

(4) ఉన్నత స్థాయి బౌద్ధిక సామర్థ్యం

**24.** A student of class I who is punished by a teacher, develops fear towards all teachers. This is an example of ........

(1) Social learning theory
(2) Conditioning theory
(3) Gestalt theory
(4) Cognitive theory

ఉపాధ్యాయునిచే శిక్షింపబడిన ఒకటవ తరగతి విద్యార్థి అందరు ఉపాధ్యాయుల పట్ల భయమును పెంపొందించుకుంటాడు. ఇది దీనికి ఉదాహరణ .....

(1) సాంఘిక అభ్యసన సిద్ధాంతం
(2) నిబంధనా సిద్ధాంతం
(3) గెస్టాల్ట్ సిద్ధాంతం
(4) సంజ్ఞానాత్మక సిద్ధాంతం

**25.** This type of environment is suitable for emotional development of children ...........

(1) Indifferent
(2) Dominant
(3) Accommodative
(4) Permissive

పిల్లల ఉద్వేగ వికాసంను పెంపొందించుటకు ఇది సరియైన పరిసరం .....

(1) ఉదాసీనమైన
(2) ప్రబలమైన
(3) అనుకూలమైన
(4) అనుమతించే

**26.** Positive attitude among the High School students towards learning ......

(1) can be inculcated uniformly.
(2) can be inculcated.
(3) cannot be inculcated as they are already grown up.
(4) is constant.

ఉన్నత పాఠశాల విద్యార్థులలో అభ్యసనం పట్ల అనుకూల వైఖరి ......

(1) ఏకరీతిగా అలవర్చవచ్చును.
(2) అలవర్చవచ్చును.
(3) అలవర్చలేము – ఎందుకంటే వారు అప్పటికే ఎదిగినారు కనుక.
(4) స్థిరంగా ఉంటుంది.

**27.** According to Piaget, "object permanence" takes place during the period of .......

(1) Formal operational.
(2) Sensory motor.
(3) Pre-operational.
(4) Concrete operational.

పియాజె ప్రకారం, ''వస్తు స్థిరత్వం'' ఈ క్రింది దశలో జరుగుతుంది.

(1) అమూర్త ప్రచాలక
(2) ఇంద్రియ చాలక
(3) పూర్వ ప్రచాలక
(4) మూర్త ప్రచాలక

**28.** Traditional way of teaching grammar was opposed by ......

(1) Thorndike

(2) Pavlov

(3) Skinner

(4) Chomsky

సాంప్రదాయ పద్ధతిలో వ్యాకరణ బోధనను వ్యతిరేకించిన వారు .....

(1) థార్న్‌డైక్

(2) పావ్‌లోవ్

(3) స్కిన్నర్

(4) ఛామ్‌స్కీ

**29.** One of the following is not the main purpose of teaching :

(1) Creating awareness among students.

(2) Construction of knowledge.

(3) Understanding the learner.

(4) Making the children understand various concepts.

క్రింది వానిలో ఒకటి బోధన యొక్క ముఖ్య ఉద్దేశ్యం కాదు.

(1) పిల్లలను జాగృతం చేయుట.

(2) జ్ఞాన నిర్మాణం.

(3) అభ్యాసకుని అవగాహన చేసికొనుట.

(4) వివిధ భావనలను పిల్లలు అవగాహన చేసుకొనేటట్లు చేయుట.

**30.** One of the following is innate :

(1) Motivation

(2) Interest

(3) Aptitude

(4) Attitude

క్రింది వానిలో ఒకటి స్వతఃసిద్ధం

(1) ప్రేరణ

(2) అభిరుచి

(3) సహజ సామర్థ్యం

(4) వైఖరి

# PART - II
# LANGUAGE I - TELUGU

**31.** 'తనయందు నఖిలభూతములందు నొకభంగి సమహితత్వంబున బరగువాడు' అన్న పద్యం ఉన్న గ్రంథం

(1) శ్రీమదాంధ్ర మహాభారతము

(2) శ్రీమద్రామాయణ కల్పవృక్షము

(3) శ్రీమదాంధ్ర మహాభాగవతము

(4) విజయవిలాసము

**32.** 'భర్తృహరి సుభాషితాల' ను తెలుగులోకి అనువదించిన వారు

(1) బద్దెన

(2) పక్కి అప్పలనరసయ్య

(3) కంచెర్ల గోపన్న

(4) ఏనుగు లక్ష్మణకవి

**33.** 'దాశరథి కృష్ణమాచార్యుల' కు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదము

(1) సర్వకళానిధి

(2) కళాప్రపూర్ణ

(3) కళావిశారద

(4) కవికోకిల

**34–39.** కింది పేరాలు చదవండి. తరువాత ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించండి.

మాటలు వచ్చిన వాళ్ళం అందరం మాట్లాడుతున్నాం; రాత వచ్చిన వాళ్ళం అందరం రాస్తున్నాం. మాట్లాడేవాళ్ళలో కొందరికి మాటల మీద మంచి పట్టూ ఒడుపూ ఉంటాయి. ఒకే విషయాన్ని కొందరు చెబితే అతి మామూలుగా, చప్పగా ఉంటుంది. మరికొందరు చెబితే చేతిలో పని ఉన్నా చెవి ఒగ్గి వింటాం. అంటే ఆ చెప్పే తీరులో మనను ఆకట్టుకొనే విశేషం ఉందన్నమాట. ఆ మాటకారితనం కొందరికి చిన్నప్పటి నుంచే ఉంటుంది. మరికొందరికి తరువాత్తరవాత అలవడుతుంది.

మాటకారితనానికి 'రాతకారితనం' ఎన్నటికీ తీసిపోదు. పైపెచ్చు, అచ్చులోకి వచ్చేసి ఎక్కడెక్కడి వాళ్ళకో అందుతుంది. ఎన్నెన్ని ఏళ్ళయినా చెక్కుచెదరకుండా ఉంటుంది. గాలికి పోయేదాని కన్న కంటి ముందున్న దానికి మన్నన, మన్నిక ఎక్కువ కదా!! నోటి మాటకు సాక్ష్యం లేకపోవచ్చు కాని రాత మాటకు (పోనీ, చేతి మాటకు) తిరుగు లేదు. అందువల్ల పేచీ పూచీలు లేకుండా చూచుకోవడమే కాకుండా పనిలో ఒబ్బిడితనం, వంటకంలో రుచీపచీ

చూసుకోవాల్సి ఉంటుంది. 'సెనగలు తిని చెయ్యి కడిగేసుకున్నాను' అన్నట్టు ఏ రచయితా సరిపెట్టుకోడానికి అవకాశం లేదు. పాఠకులు చెయ్యి కడుక్కోనే శ్రమ ఎందుకని సెనగలు ముట్టుకోకనే పోవచ్చు!

**34.** 'కొందరికి మాటల మీద పట్టూ ఒడుపూ ఉంటాయి.' ఈ వాక్యంలో 'పట్టూ ఒడుపూ' అంటే .....

(1) పట్టుకోనడం, ముట్టుకోనడం

(2) అధికారం

(3) ముట్టడం, విడువడం

(4) పట్టడం, విడువడం

**35.** 'సెనగలు తిని చెయ్యి కడిగేసుకున్నట్లు' అనేది ఒక .....

(1) పదబంధం

(2) సూక్తి

(3) సామెత

(4) జాతీయం

**36.** గాలికి పోయేదాని కన్న కంటి ముందున్న దానికి

(1) మన్నన, మన్నిక ఎక్కువ.

(2) మన్నిక, ఎన్నిక ఎక్కువ.

(3) మన్నన, మన్నిక తక్కువ.

(4) మన్నన, మర్యాద తక్కువ.

**37.** కొందరు చెబితే చేతిలో పని ఉన్నా చెవి ఒగ్గి వినడానికి కారణం

(1) వారు సెనగలు ముట్టుకోకపోవడం.

(2) వారు చెప్పే తీరులో మనకు ఆకట్టుకొనే విశేషం ఉండటం.

(3) వారికి రుచీపచీ తెలియడం.

(4) వారికి మాటకారితనంతో పాటు రాతకారితనం కూడా ఉండటం.

**38.** ఎన్నెన్ని ఏళ్ళయినా చెక్కుచెదరకుండా ఉండేది

(1) ఓర్వలేనితనం

(2) మాటకారితనం

(3) రాతకారితనం

(4) చేతకానితనం

**39.** నోటి మాటకు సాక్ష్యం లేకపోవచ్చు గాని

(1) నొసటి రాతకు తిరుగు ఉంటుంది.

(2) నోటి మాటకు తిరుగు లేదు.

(3) మాట మూటకు తిరుగు లేదు.

(4) రాత మాటకు తిరుగు లేదు.

40. 'ముత్యాల సరం' లోని మొదటి మూడు పాదాలలో మాత్రా నియమం

(1) పది మాత్రలు

(2) ఏడు మాత్రలు

(3) పదహారు మాత్రలు

(4) పద్నాలుగు మాత్రలు

41. "నెమలి కంఠం శంకరుని కంఠం వలె నీలంగా ఉంది." అను వాక్యంలోని అలంకారం

(1) ఉపమాలంకారం

(2) అతిశయోక్తి అలంకారం

(3) స్వభావోక్తి అలంకారం

(4) రూపకాలంకారం

42. 'చూపు, ధర్మం, సాక్షాత్కారం' అను నానార్థాలు గల పదం

(1) సాధికారం

(2) దర్శనం

(3) ఆవిష్కారం

(4) పరిష్కారం

43. క్రియా రహిత వాక్యాల్లో ఒకే పదార్థాన్ని బోధించే రెండు నామాల్లో మొదటిది ఉద్దేశం అయితే రెండోది

(1) బహుళం

(2) ఆదేశం

(3) ప్రత్యయం

(4) విధేయం

44. 'కుంచెం' అను పదానికి సాధారణ వ్యావహారిక రూపం

(1) కొంచెం

(2) సుంత

(3) కుంచె

(4) కుంచము

45. 'హృదయం' అను ప్రకృతి పదానికి వికృతి పదం

(1) దానం

(2) దయ

(3) ఎద

(4) ప్రాదము

**46–51.** కింది పద్యం చదవండి. తరువాత ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించండి.

కేదారాది సమస్త తీర్థములు కోర్మింజూడ బోనేటికిన్
కాదా ముంగిలి వారణాసి, కడుపే కైలాస శైలంబు, నీ
పాద ధ్యానము సంభవించునపుడే భావింపనజ్ఞాన ల
క్ష్మీ దారిద్ర్యులు గారె లోకులకటా శ్రీకాళహస్తీశ్వరా!

**46.** అంగణము, ప్రాంగణము, మొగవాలము అను పర్యాయపదాలు గల పదం

(1) ముంగిలి

(2) తీర్థము

(3) కాళము

(4) ప్రాకారము

**47.** 'శ్రీకాళహస్తి' అనగా

(1) సంపద, నాగము, హస్తము

(2) సాలె పురుగు, పాము, ఏనుగు

(3) లక్ష్మి, పాము, చేయి

(4) సరస్వతి, ఏనుగు, నాగము

**48.** 'కడుపు' అను పదానికి కవి పోలిక చెప్పినది

(1) వారణాసి

(2) శ్రీకాళహస్తి

(3) కైలాస శైలము

(4) అజ్ఞాన లక్ష్మి

**49.** ఈ పద్యం రాసినది

(1) శ్రీనాథుడు

(2) నన్నెచోడుడు

(3) పాల్కురికి సోమనాథుడు

(4) ధూర్జటి

**50.** కోర్కెలు తీరడానికి పోనవసరం లేదని కవి భావించినది

(1) కేదారాది తీర్థములు

(2) కాశీ ప్రయాగలు

(3) వారణాసి

(4) కైలాస శైలము

**51.** లోకులు అజ్ఞాన లక్ష్మీ దారిద్ర్యులయ్యే సందర్భం

(1) శ్రీకాళహస్తికి వెళ్ళినపుడు

(2) కేదారాన్ని దర్శించినపుడు

(3) కైలాసాన్ని చేరినపుడు

(4) శివపాద ధ్యానం చేసినపుడు

**52.** ఒక పదమో, పదబంధమో, అర్థపాదమో, పాదమో మకుటంగా ఉండే ప్రక్రియ

(1) ద్విపద

(2) ప్రబంధం

(3) వచనపద్యం

(4) శతకం

53. సామాన్య వాక్యాలు సంశ్లిష్ట వాక్యంగా ఏర్పడేప్పుడు కలిగే మార్పు

(1) ఉపవాక్యాల్లోని సమాపక క్రియలు నామపదాలుగా మారడం.

(2) ఉపవాక్యాల్లోని సమాపక క్రియలు అసమాపక క్రియలుగా మారడం.

(3) ఉపవాక్యాల్లోని అసమాపక క్రియలు సమాపక క్రియలుగా మారడం.

(4) ఉపవాక్యాల్లోని నామపదాలు క్రియాపదాలుగా మారడం.

54. 'కంఠస్నానం' అంటే తల తప్ప తక్కిన అవయవాలు తడుపుతూ స్నానం చేయడం. ఇక 'అభ్యంగనం' అంటే

(1) తలారా స్నానం చేయడం.

(2) రెండు పర్యాయాలు స్నానం చేయడం.

(3) తలపై నీటిని చల్లుకోవడం.

(4) నీటిలో మునక వేయడం.

55. సాధారణంగా ఉక్తలేఖనాంశాన్ని మూడుసార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినపుడు విద్యార్థి చేయాల్సినది

(1) తప్పులు సరిచూచుకోవాలి.

(2) ఏకాగ్రతతో వినాలి.

(3) వినాలి – రాయాలి.

(4) రాయాలి.

56. పఠన లేఖనాల్లో పఠనం 'స్తబ్దాంశం' అని అంటారు. ఐతే లేఖనం

(1) ప్రేరణాంశం

(2) శబ్దాంశం

(3) కారకాంశం

(4) లక్షణాంశం

57. 'విద్యార్థులు సన్నిహిత సంబంధం గల అంశాల మధ్య గల సామ్య భేదాలను కనుగొంటారు' అన్న స్పష్టీకరణం

(1) భాషాజ్ఞానం అను లక్ష్యానికి చెందినది.

(2) సృజనాత్మక శక్తి అను లక్ష్యానికి చెందినది.

(3) అవగాహన అను లక్ష్యానికి చెందినది.

(4) భాషాభిరుచి అను లక్ష్యానికి చెందినది.

58. పద్యబోధనలో ఆదర్శ పఠనానంతరం విద్యార్థులు పద్యం యొక్క కేంద్రభావాన్ని ఏమేరకు గ్రహించారో తెలుసుకోవడానికి మీరు చేసేది

(1) పునర్విమర్శ

(2) అర్థ సంగ్రహణం

(3) తాత్పర్యం చెప్పించుట

(4) స్థూలార్థ సంగ్రహణం

**59.** సంవత్సరంలో విద్యార్థి అభ్యసించిన అన్ని అంశాలను మదింపువేయుటకు మీరు అనుసరించే మూల్యాంకనం

(1) నిర్మాణాత్మక మూల్యాంకనం

(2) సాఠాంత మూల్యాంకనం

(3) స్వయం-మూల్యాంకనం

(4) సమగ్ర మూల్యాంకనం

**60.** వ్యాకరణ బోధనలో సూత్రాన్ని మొదటగా చెప్పి, ఆ తర్వాత ఉదాహరణలను విశ్లేషించి సూత్రాన్ని అర్థం చేయించుటకు మీరు అనుసరించిన బోధన పద్ధతి

(1) నిగమోపపత్తి పద్ధతి

(2) విశ్లేషణ పద్ధతి

(3) ప్రయోగ పద్ధతి

(4) అనుమానోపపత్తి పద్ధతి

## Part - III
## Language II - English

**61-65.** Read the following passage carefully and answer the questions given below it.

Florence Nightingale was born in Florence, Italy, in 1820 (and hence her first name). The Nightingales were an aristocratic family. Her father, William Nightingale, was a very wealthy landlord. Her mother, Fanny Nightingale, loved elegant dresses and parties.

Florence was different. Not for her parties and silks and laces. Not for her life of wealth and ease. That was a useless life ! At 17 she announced that she had received a call. "God spoke to me and called me to his service", she said. Her parents were puzzled.

This turned to dismay when she said that the 'service' was to nurse the sick, as working as a nurse was considered lowly in those days. Her mother was heartbroken, but she got her father's blessings and Florence began working in hospitals. Florence provided the best service to her patients. Her work got noticed and the beautiful lady led a band of women volunteers to Crimea in 1854.

**61.** 'The Nightingales were an aristocratic family.'

It means that Nightingale's parents were .....

(1) extravagant

(2) poor

(3) arrogant

(4) noble

**62.** To work in hospitals, Florence Nightingale got the blessings from .....

(1) the patients

(2) her father

(3) her mother

(4) the volunteers

**63.** 'That was a useless life.'

That life was useless for ......

(1) the nurses.

(2) the Nightingales.

(3) the citizens of Italy.

(4) Florence Nightingale.

**64.** God asked Nightingale to serve ........

(1) aristocratic families.

(2) Him through prayers.

(3) the sick.

(4) her parents.

**65.** Florence Nightingale's mother was heartbroken because Nightingale .....

(1) was fond of her parties, silks and laces.

(2) decided to work as a nurse.

(3) rejected her father's advice.

(4) chose to lead aristocratic life.

**66.** 'Helen is the most beautiful woman in the world'.

The comparative form of the given sentence is ......

(1) Helen is more beautiful than many other women in the world.

(2) Helen is more beautiful than most other women in the world.

(3) Helen is more beautiful than very few women in the world.

(4) Helen is more beautiful than any other woman in the world.

**67.** 'Devi looked at the moon.'

The phrase 'look at' means ........

(1) to see

(2) to examine

(3) to investigate

(4) to take care of

**68.** 'This is an interesting story'. To get the opposite of the word 'interesting', we use the prefix .......

(1) un

(2) dis

(3) in

(4) ill

**69.** 'Raju plays cricket. He plays chess also.' The given sentences can be combined and expressed as .......

(1) Raju doesn't play either cricket or chess.

(2) Raju plays cricket but not chess.

(3) Raju plays chess but not cricket.

(4) Raju plays not only cricket but also chess.

**70.** Find the correct sentence that contains the words 'birds, distances, fly, long, migrating.'

(1) Migrating birds fly distances long.

(2) Birds fly long migrating distances.

(3) Migrating birds fly long distances.

(4) Birds fly migrating long distances.

**71.** Identify the correctly spelt word.

(1) champyen

(2) champian

(3) champien

(4) champion

**72.** "I should be here ........ the stroke of five," Venu said.

Choose the correct preposition to fill in the given blank.

(1) by

(2) in

(3) at

(4) on

**73.** 'My father ....... (drink) tea everyday'. Choose the correct form of the verb given in the brackets to fill in the given blank.

(1) is drinking

(2) drink

(3) drinks

(4) drank

**74.** 'Madhavi is very hospitable'. It means that Madhavi is ....

(1) bedridden.

(2) in a hospital.

(3) friendly.

(4) fearful.

**75.** 'I am very lucky, ..... ?'

Select the appropriate question tag to be used in the given blank.

(1) amn't I

(2) aren't I

(3) am I

(4) isn't it

**76.** 'My sister has ........... (paint) the wall.' Choose the correct form of the verb given in the brackets to fill in the given blank.

(1) painting

(2) paint

(3) paints

(4) painted

**77.** 'Dolphins look like fish, ...... they are not fish.'

Choose the correct word to fill in the given blank.

(1) but

(2) and

(3) or

(4) then

**78.** 'Lalitha used to take a slate to school'. It means that .....

(1) Lalitha has been taking a slate to school.

(2) Lalitha doesn't take a slate to school now.

(3) Lalitha takes a slate to school.

(4) Lalitha is taking a slate to school.

**79.** In writing a letter, an appropriate way of writing subscription is ......

(1) yours sincerely,

(2) Yours sincerely,

(3) Yours Sincerely,

(4) yours Sincerely,

**80.** Sheela said, "I am learning Russian language."

The reported form of the given sentence is ..........

(1) Sheela said that she learnt Russian language.

(2) Sheela said that she was learning Russian language.

(3) Sheela said that she is learning Russian language.

(4) Sheela said that she has been learning Russian language.

**81-84.** In the following passage there are blanks which have been numbered from 81-84.

Below the passage against these numbers, a choice of four words / phrases marked 1, 2, 3, 4 is given, one of which fits the blank appropriately. Choose the correct answers.

'Birds (81) different-shaped feet to suit their way of life. Birds that perch (82) branches have toes that curl round the branch to give a tight grip. The grip is so tight that the bird (83) fall of, even when it goes to sleep. Some birds find their food in the ground. Their short, blue toes are like rakes. They scratch the ground to turn up insects and seeds. Birds such as ducks, geese and swans have feet like paddles to help them (84) in the water.'

**81.** (1) are
(2) has
(3) had
(4) have

**82.** (1) on
(2) in
(3) under
(4) above

**83.** (1) hasn't
(2) didn't
(3) doesn't
(4) haven't

**84.** (1) swum
(2) swim
(3) swims
(4) swam

**85.** In an Overhead projector , a teacher makes use of .........
(1) 3D objects.
(2) Transparencies.
(3) Power-point CDs.
(4) Puppets.

**86.** 'India is a multilingual country. English continued as a language of administration, judiciary and medium of instruction in the universities.'
This aspect implies that ..........
(1) English is a link language in India.
(2) English is a library language.
(3) English is a language of opportunity.
(4) English is an International language.

**87.** Change of stress from the first syllable to the second as in, 'conduc–con'duct, changes the word ......
(1) from Adjective to Noun.
(2) from Verb to Noun.
(3) from Noun to Verb.
(4) from Noun to Adjective

**88.** Searching for specific information in a dictionary, a telephone directory is an example for ......
(1) Extensive reading
(2) Scanning
(3) Skimming
(4) Reading aloud

**89.** The teacher makes use of prefixes and suffixes to teach ......
(1) Word meaning.
(2) Sentence formation.
(3) Word formation.
(4) Sentence meaning.

**90.** 'The teacher gives the meanings of difficult words in the pupil's mother tongue.'
This is a principle involved in ......
(1) The Reading Method of Dr. West.
(2) The Grammar-translation Method.
(3) The Direct Method.
(4) The Bilingual Method.

# టెట్ పేపర్-2 సమాధానాలు

SERIES - C చైల్డ్ డెవలప్‌మెంట్-పెడగాగి, లాంగ్వేజ్-1 (తెలుగు) , లాంగ్వేజ్-2 (ఇంగ్లిష్)

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 4 | 4) 2 | 5) 3 | 6) 1 | 7) 1 | 8) 2 |
| 9) 4 | 10) 4 | 11) 3 | 12) 3 | 13) 2 | 14) 3 | 15) 2 | 16) 2 |
| 17) 1 | 18) 3 | 19) 1 | 20) 4 | 21) 3 | 22) 2 | [illegible] 1 | 24) 2 |
| 25) 3 | 26) 2 | 27) 2 | 28) 4 | 29) 1 | 30) 3 | 31) [illegible] | 32) 4 |
| 33) 2 | 34) 2 | 35) 3 | 36) 1 | 37) 2 | [illegible]) 3 | [illegible]) 4 | 40) 4 |
| 41) 1 | 42) 2 | 43) 4 | 44) 1 | 45) [illegible] | [illegible] | [illegible]) 2 | 48) 3 |
| 49) 4 | 50) 1 | 51) 4 | 52) 4 | [illegible] 2 | [illegible]4) [illegible] | 55) 2 | 56) 3 |
| 57) 3 | 58) 4 | 59) 4 | 60) 1 | 61) 4 | [illegible]) 2 | 63) 4 | 64) 3 |
| 65) 2 | 66) 4 | 67) 1 | 68) [illegible] | 69) 4 | 70) 3 | 71) 4 | 72) 4 |
| 73) 3 | 74) 3 | 75) 2 | [illegible] | [illegible] 1 | 78) 2 | 79) 2 | 80) 3 |
| 81) 4 | 82) 1 | 83) [illegible] | 84) [illegible] | 85) 3 | 86) 1 | 87) 3 | 88) 2 |
| 89) 2 | 90) 4 | | | | | | |

# Part - IV (b)
# Social Studies (Series A)

91. అట్మాస్ అంటే...
1) నీరు
2) అతి సూక్ష్మమై అణువులు
3) రాయి
4) ఆవిరి

92. 'బుష్‌మెన్' ఆటవిక జాతుల నివాస ప్రాంతం
1) కలహారి ఎడారి
2) తూర్పు ఎడారి
3) కాంగో నదీ హరివాణం
4) సహారా ఎడారి

93. ఉపగ్రహాలు లేని గ్రహం
1) గురుడు
2) శుక్రుడు
3) వరుణుడు
4) ఇంద్రుడు (నెప్ట్యూన్)

94. గాలి వేగాన్ని కొలవడానికి ఉపయోగించే పరికరం
1) ఆర్ద్రతా మాపకం
2) ఆల్టీమీటర్
3) పవన వేగమాపకం
4) భారమితి

95. దక్షిణ ధృవం వద్ద సూర్యుడు ఈరోజు దిక్చక్రంపై ఉదయిస్తాడు.
1) మార్చి 21వ తేదీన
2) జూన్ 21వ తేదీన
3) డిసెంబర్ 23వ తేదీన
4) సెప్టెంబర్ 23వ తేదీన

96. అతి పెద్దదైన, లోతైన మహాసముద్రం
1) అట్లాంటిక్ మహాసముద్రం
2) పసిఫిక్ మహాసముద్రం
3) హిందూ మహాసముద్రం
4) ఆర్కిటిక్ మహాసముద్రం

97. ఋతుపవన కాలంలో వీచే పవనాలు కింది రకానికి చెందుతాయి.
1) కాలాన్ని బట్టి వీచే పవనాలు
2) స్థానిక పవనాలు
3) ప్రపంచ పవనాలు
4) స్థానిక, ప్రపంచ పవనాలు

98. ప్రపంచంలో అతి పెద్ద మంచినీటి సరస్సు
1) మిచ్‌గాన్ సరస్సు
2) హురాన్ సరస్సు
3) సుపీరియర్ సరస్సు
4) ఇరీ సరస్సు

99. ఆసియా ఖండం మధ్య గుండా పోతున్న రేఖాంశం
1) 80° తూర్పు
2) 89° తూర్పు
3) 76° తూర్పు
4) 90° తూర్పు

100. ఆసియా ఖండం ఈ రకమైన శీతోష్ణస్థితిని కలిగిఉంది
1) మధ్యధరా
2) ఖండాతర్గత
3) ఉష్ణమండల
4) ఎడారి శీతోష్ణస్థితి

101. నైలునదిని ఈజిప్టు వరప్రసాదం అని పిలవడానికి గల కారణం?
1) ఈజిప్టు ప్రజలు ఈ నదిని పూజిస్తారు
2) ఈ నదీ తీరంలో గొప్ప నాగరికతలు విలసిల్లాయి
3) ఇది అనేక జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలను సమకూర్చడం వలన
4) ఈ నది లేనిచో ఈజిప్టు మొత్తం ఎడారిగా మారి ఉండేది

102. కలహారి ఎడారి ప్రజల ముఖ్యవృత్తి
1) వేటాడుట
2) వరి పంటను సాగు చేయుట
3) అడవులను నరికి పంట చెరుకును అమ్ముట
4) కాఫీ పంటను సాగు చేయుట

103. లాటిన్ అమెరికా ఈ దేశాలతో కూడి ఉంది
1) సైబీరియా, అలస్కా
2) మెక్సికో, మధ్య అమెరికా
3) దక్షిణ అమెరికా, మధ్య అమెరికా, మెక్సికోలను కలిపి
4) దక్షిణ అమెరికా, మధ్య అమెరికా

104. కృష్ణానది ఆంధ్రప్రదేశ్‌లో ఇచట ప్రవేశిస్తుంది.
1) కర్నూలు జిల్లాలోని నంద్యాల
2) మహబూబ్‌నగర్ జిల్లాలోని తంగడి
3) శ్రీశైలం దగ్గర మన్ననూరు
4) కర్నూలు జిల్లాలోని సంగం

105. పటంలో నదిని గుర్తించడానికి కింది సాంప్రదాయక చిహ్నాన్ని ఉపయోగిస్తారు.
1) రెండు సమాంతర రేఖలు
2) చుక్కలతో కూడిన సరళరేఖ
3) చుక్కలతో కూడిన రెండు సమాంతర రేఖలు
4) రెండు అసమాన వక్రరేఖలు

106. మన రాష్ట్రంలో మొదటి కాగితపు మిల్లు ఇక్కడ స్థాపించబడింది.
1) సిర్పూర్ – కాగజ్‌నగర్
2) రాజమండ్రి
3) కర్నూలు
4) భద్రాచలం

107. తవ్వకాల ఫలితంగా లభించిన వస్తువులు కింది దానికి చెందుతాయి.
1) ఉత్ఖాతనం
2) ఫిరంగులు
3) చిత్రవస్తువులు
4) గొట్టపుబావి

108. మానవుని పుట్టుక గురించి అధ్యయనం చేయడానికి ఈ శాఖ విషయజ్ఞానం అవసరం
1) ఆంథాలజి
2) కాస్మాలజి
3) ఆంత్రపాలజి
4) ఆర్కియాలజి

109. సంస్కృత భాషలోని మొట్టమొదటి నిఘంటువు
1) కల్హణుని రాజతరంగిణి
2) అమరసింహుని అమరకోశం
3) పతంజలి మహాభాష్యం
4) పాణిని అష్టాధ్యాయి

110. ఈ కాలంలోని వస్తుమార్పిడి పద్ధతి భవిష్యత్తు వర్తక వాణిజ్యాలను ప్రోత్సహించింది.
1) పాత రాతియుగం
2) మధ్య శిలాయుగం

3) కొత్త రాతియుగం

4) కాంస్య యుగం

111. సింధు నాగరికతకు మెసపటోనియా నాగరికతకు మధ్య ఉన్న సారూపత్యతను తెచ్చిన అంశం

1) ఆర్థిక వనరులు, వాటి వినియోగం

2) భాష

3) సహజ పరిస్థితులు

4) జీవన విధానం

112. గజనీ మహమ్మద్ ఆస్థానాన్ని అలంకరించిన విద్వాంసుడు

1) ఫాహియాన్

2) ఇత్సింగ్

3) హ్యుయన్‌త్సాంగ్

4) అల్‌బెరూనీ

113. ప్రపంచంలో ప్రధానంగా మాట్లాడే 30 భాషల్లో, భారతీయ భాషల సంఖ్య

1) 11

2) 09

3) 05

4) 06

114. సింధు లోయ నాగరికత ప్రజలకు ఈ దేశంలో వర్తక, సాంస్కృతిక సంబంధాలు ఉండేవి.

1) చైనా

2) శ్రీలంక

3) ఆఫ్ఘనిస్తాన్

4) బర్మా

115. శాతవాహనుల మొదటి రాజధాని

1) ధాన్యకటకం

2) ప్రతిష్టానపురం

3) స్థానేశ్వరం

4) కనోజ్

116. పురుషోత్తముడు అలెగ్జాండరుతో వీరోచితంగా పోరాడినప్పటికి ఈ కారణంచే ఓడాడు.

1) అలెగ్జాండర్ గొప్ప యుద్ధ నైపుణ్యం కలిగిన వ్యక్తి

2) యుద్ధ సమయంలో పురుషోత్తమునికి వాతావరణం అనుకూలించక పోవడం

3) పురుషోత్తమునికి యుద్ధ నైపుణ్యం లేకపోవడం

4) స్వదేశీ రాజులలోని అనైక్యత

117. చోళ సామ్రాజ్య స్థాపకుడు

1) విజయాలయుడు

2) రాజేంద్రుడు

3) రాజరాజు – I

4) కులోత్తుంగుడు

118. ఢిల్లీ సుల్తానులు తమ రాజ్యాన్ని ఈ విధంగా విభజించాడు.

1) ముక్తి

2) ఇక్తాలు

3) సుబాలు

4) జాగీర్లు

119. అక్బర్ ప్రవేశపెట్టిన రైత్వారీ పద్ధతిలో భూమిశిస్తు కింది విధంగా నిర్ణయించబడింది

1) పంటలో 1/4వ వంతు

2) పంటలో 1/3వ వంతు

3) పంటలో 1/2వ వంతు

4) పంటలో 1/5వ వంతు

120. తన పరిపాలనలో 'అష్ట ప్రధానులను' ప్రవేశపెట్టిన రాజు

1) కృష్ణదేవరాయలు

2) ప్రతాపరుద్రుడు

3) శివాజి

4) రాజరాజచోళుడు

121. వెల్లెస్లీ ప్రవేశపెట్టిన ''సైన్య సహకార పద్ధతి'' అంటే గవర్నర్ జనరల్, భారతీయ (స్వదేశీ) రాజుల మధ్య ఈ అంశానికి సంబంధించిన ఒప్పందం

1) భూమి శిస్తు

2) సాధారణ పరిపాలన

3) పరస్పర సైనిక సహకారం

4) వారి రాజ్యాలలో భారీ బ్రిటిష్ సైన్యాన్ని ఏర్పాటు చేసి సైన్యానికి అయ్యే ఖర్చును స్వదేశీ రాజులే భరించాలి.

122. 'వందేమాతరం' ఉద్యమం ముఖ్య లక్షణం

1) పన్నులను వ్యతిరేకించుట

2) స్వదేశీ వస్తు ప్రోత్సాహం – విదేశీ వస్తు బహిష్కరణ

3) సైన్యంలో చేరడానికి నిరాకరించుట

4) జాతీయ నాయకుల అరెస్టులను వ్యతిరేకించుట

123. సమిష్టి కుటుంబంలో ఉన్న అనుకూలత

1) కుటుంబ ఆచార సాంప్రదాయాలను పాటించేలా చూచుట

2) కుటుంబ యజమాని కుటుంబ సభ్యులందరి మంచి చెడులను పరిరక్షించుట

3) కుటుంబ సభ్యులందరి బాగోగులను పట్టించుకొనుట

4) నిర్ణయాధికారం కుటుంబ యజమానికి మాత్రమే ఉండుట

124. సమాజం అంటే

1) ప్రాబల్యం గల ప్రాథమిక ప్రజా సమూహం

2) ప్రత్యేక వృత్తి గల ప్రజా సమూహం

3) ప్రత్యేక భౌగోళిక పరిధిని, సామాజిక గుర్తింపును కలిగి, ఒకే చోట కలిసి ఉండే ప్రజా సమూహం

4) ఒకే వర్గానికి లేక తెగకు చెందిన ప్రజా సమూహం

125. కింది పరిస్థితిలో వ్యక్తి సుప్రీం కోర్టులో నేరుగా అప్పీలు చేసుకోవచ్చు.

1) హైకోర్టు 11 సం॥రాలు శిక్ష విధించినప్పుడు

2) రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో తగాదాలు వచ్చినప్పుడు

3) భూతగాదాలు

4) ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులు స్వాధీనం చేసుకున్నప్పుడు

126. ఈ పరిస్థితుల్లో భారత రాష్ట్రపతిని తొలగింపవచ్చు

1) పార్లమెంట్ ఆమోదించిన బిల్లును తిరిగి పంపినప్పుడు

2) రాజ్యాంగ విరుద్ధంగా పనిచేసినప్పుడు/న్యాయ వ్యవస్థలో జోక్యం

3) న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకొన్నప్పుడు

4) ఎన్నికల విధానంలో పాలుపంచుకొన్నప్పుడు

127. జిల్లా పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులు కానివారు

1) జిల్లా కలెక్టర్

2) మండల పరిషత్ అధ్యక్షులు అందరు

3) జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి

4) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు

128. ఇది పౌరుని చట్టపరమైన బాధ్యత

1) రాజ్యం పట్ల విధేయత కలిగి ఉండుట

2) అవసరమైన వారికి సహాయ పడుట

3) పెద్దలను గౌరవించుట

4) సత్యవంతుడుగా ఉండుట

129. ప్రజాస్వామ్య మనుగడ దీనిపై ఆధారపడి ఉంటుంది

1) పార్లమెంట్

2) రాష్ట్రపతి

3) ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు

4) ఓటర్ల నిర్ణయాలు

130. కింది వాటిలో ట్రాఫిక్ నేరం కానిది

1) రోడ్డును ఉపయోగించేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్‌ను లక్ష్యపెట్టక వెళ్లడం

2) మోటారు వాహనాల నిర్ణీత వేగమును పాటించడం (స్కూలు జోనులోను, రద్దీ ప్రదేశంలోనూ, మొదలైన)

3) వాహనాలను 'నిలపకూడని ప్రదేశాలలో' వాటిని నిలపడం

4) ఒకే దిశలో వెళ్లవలసిన రోడ్ల మీద, మోటారు వాహనాలు రెండో దిశలో వెళ్లడం

131. స్వచ్ఛమైన పబ్లిక్ వస్తువులు/సేవలకు ఉదాహరణ

1) గాలి

2) దేశరక్షణ

3) రోడ్లు

4) రైల్వేలు

132. ఇది ఆర్థిక రంగానికి సంబంధించిన మౌలిక ప్రశ్న కాదు

1) ఎందుకు ఉత్పత్తి చేయాలి?

2) ఎలా ఉత్పత్తి చేయాలి?

3) ఎక్కడ ఉత్పత్తి చేయాలి?

4) ఎవరి కోసం ఉత్పత్తి చేయాలి?

133. సహకార సంస్థల ముఖ్య సిద్ధాంతం

1) లాభార్జన

2) ప్రజా సంక్షేమం

3) అందరి కోసం తాము, తమ కోసం అందరు

4) వాటాలను ప్రోత్సహించుట

134. డా॥ అమర్త్యసేన్ అర్థశాస్త్రాన్ని ఈ విధంగా నిర్వచించాడు.

1) సంపదకు సంబంధించిన శాస్త్రం

2) మానవుడు, అతని శ్రేయస్సును అధ్యయనం చేయునది

3) ఎంపిక శాస్త్రం

4) విజ్ఞాన శాస్త్ర శ్రేయస్సు

135. 'ప్రయోజనం'ను వీరు నిర్ధారిస్తారు

1) ఉత్పత్తిదారుడు

2) వినియోగదారుడు

3) అమ్మకపుదారుడు

4) అర్థశాస్త్రవేత్త

136. ద్వితీయ రంగ ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణ

1) అడవులు

2) పశుసంవర్ధనం

3) నీటి సరఫరా

4) రియల్ ఎస్టేట్

137. వాస్తవ స్థూల జాతీయోత్పత్తిని లెక్కించడానికి ఉపయోగించే సూత్రం

1) వాస్తవ స్థూల జాతీయోత్పత్తి = నామమాత్రపు స్థూల జాతీయోత్పత్తి /

ధరల సూచిక

2) వాస్తవ స్థూల జాతీయోత్పత్తి = ధరల సూచిక/నామమాత్రపు స్థూల జాతీయోత్పత్తి

3) వాస్తవ స్థూల జాతీయోత్పత్తి = నామమాత్రపు స్థూల జాతీయోత్పతి – ధరల సూచిక

4) వాస్తవ స్థూల జాతీయోత్పత్తి = ధరల సూచిక + నామమాత్రపు స్థూల జాతీయోత్పత్తి

138. అభ్రకం నిల్వల్లో మొదటి స్థానంలో ఉన్న జిల్లా

1) నెల్లూరు

2) చిత్తూరు

3) ప్రకాశం

4) మహబూబ్‌నగర్

139. సాంఘిక శాస్త్రమునకు, సామాజిక శాస్త్రమునకు మధ్య గల ఒక తారతమ్యం

1) సాంఘిక శాస్త్రం వయోజన కేంద్రీకృతమైంది, సామాజిక శాస్త్రం శిశు కేంద్రీకృతమైంది

2) సాంఘిక శాస్త్రం ఆచరణాత్మకమైంది, సామాజిక శాస్త్రం సిద్ధాంతపరమైంది

3) సాంఘిక శాస్త్రం పరిసరాల గురించి వివరిస్తుంది, సామాజిక శాస్త్రం మానవుడికి, సమాజానికి గల సంబంధాన్ని తెలుపుతుంది

4) సాంఘిక శాస్త్రం అధ్యయన పురోగతమైంది, సామాజికశాస్త్రం సూక్ష్మీకరించబడిన అంశాలను కలిగి ఉంటుంది

140. సాంఘికశాస్రం ఈ స్వభావాన్ని కలిగి ఉంది.

1) శాస్త్ర సంబంధమైంది

2) సాంకేతిక పరమైంది

3) మానవ సంబంధమైంది

4) వస్తు సంబంధమైంది

141. 'సాంఘిక శాస్త్రం మనిషి, అతని సాంఘిక, భౌగోళిక పరిసరాలకు గల సంబంధాన్ని అధ్యయనం చేస్తుంది'' అని నిర్వచించిన వారు

1) జేమ్స్

2) స్కూలు బోర్డు కమిటీ – విక్టోరియా (USA)

3) వెస్లీ

4) మైకేల్స్

142. ఎడ్గర్ డేల్ ''అనుభవ శంఖు''లో పైనుంచి రెండవ స్థానంలో ఉన్న అభ్యసన అనుభవం

1) క్షేత్ర పర్యటన

2) దృశ్య సాంకేతికాలు

3) కదిలే చిత్రాలు

4) ప్రదర్శనలు

143. మానసిక చలనాత్మక రంగంలో ఉన్నతంగా ఉన్న లక్ష్యం

1) స్వభావీకరణ

2) న్యాయ నిర్ణయం

3) సమన్వయం

4) ప్రేరణ

144. ''అభిరుచులను పెంపొందించుకొనుట'' – అను లక్ష్యానికి సంబంధించిన స్పష్టీకరణ

1) నిర్ధారించుట

2) ఒక రూపము నుంచి మరొక రూపానికి

అనువదించుట

3) సామాజిక సమస్యలకు సంబంధించిన చర్చలలో పాల్గొని ఆనందించుట

4) జాతీయ పతాకం యెడల గౌరవ భావాన్ని పెంపొందించుకొనుట

145. 'సమగ్ర స్వభావ అభ్యసన ప్రాధాన్యత' అనేది ఈ రకమైన కరికులం కూర్పుపై ఆధారపడి ఉంటుంది

1) ఏకకేంద్రీయ పద్ధతి

2) యూనిట్ పద్ధతి

3) స్పైరల్ పద్ధతి

4) కాలక్రమానుగత విషయాల అమరిక

146. 1986 జాతీయ విద్యా ప్రణాళికలోని ప్రధాన కరికులమ్‌లో లేని అంశం

1) మానవ హక్కుల పరిరక్షణ

2) సాంఘిక అవరోధకాలను తొలగించుట

3) పర్యావరణ పరిరక్షణ

4) చిన్న కుటుంబ భావన

147. ఉపన్యాస పద్ధతిలోని ఒక లోపం

1) సమయాన్ని పొదుపు చేసి, సిలబస్‌ను పూర్తి చేయును

2) ఉపాధ్యాయుడి పనిని సులభతరం చేయును

3) విద్యార్థులకు వినుటలో శిక్షణనిచ్చును

4) అభ్యసనలో విద్యార్థులు పాల్గొనడానికి తక్కువ అవకాశమిచ్చును

148. హెర్బార్టియన్ పాఠ్య పథకంలో మూడవ సోపానం

1) సంసిద్ధత

2) సంసర్గం

3) ప్రదర్శన

4) సాధారణీకరణ

149. ప్రకల్పనా విధానంలో ఇది ఒక ప్రధాన సూత్రం కాదు

1) కృత్య సూత్రం

2) అనుభవ సూత్రం

3) సాధారణ నుంచి ప్రత్యేకమునకు అను సూత్రం

4) ప్రయోజన సూత్రం

150. ఒక విద్యార్థి ఒక విషయంలో ఒక ప్రత్యేకమైన పొరపాటు ప్రతిసారి ఎందుకు చేయుచున్నాడో తెలుసుకోవడానికి ఈ విధమైన మూల్యాంకనం వాడుదురు

1) లోపనిర్ధారణ మూల్యాంకనం

2) సమగ్ర మూల్యాంకనం

3) నిర్మాణాత్మక మూల్యాంకనం

4) నిర్మాణాత్మక, సమగ్ర మూల్యాంకనం

# టెట్ పేపర్-2 సమాధానాలు

| SERIES - A | | | | సోషల్ స్టడీస్ | | | |
|---|---|---|---|---|---|---|---|
| 91) 4 | 92) 1 | 93) 2 | 94) 3 | 95) 4 | 96) 2 | 97) 1 | 98) 3 |
| 99) 4 | 100) 2 | 101) 4 | 102) 1 | 103) 3 | 104) 2 | 105) 4 | 106) 2 |
| 107) 1 | 108) 3 | 109) 2 | 110) 3 | 111) 1 | 112) 4 | 113) 2 | 114) 3 |
| 115) 2 | 116) 4 | 117) 1 | 118) 2 | 119) 2 | 120) 3 | 121) 4 | 122) 2 |
| 123) – | 124) 3 | 125) 1 | 126) 2 | 127) 3 | 128) 1 | 129) 4 | 130) 2 |
| 131) 2 | 132) 1 | 133) 3 | 134) 4 | 135) 2 | 136) 4 | 137) 1 | 138) 1 |
| 139) 3 | 140) 3 | 141) 4 | 142) 2 | 143) 1 | 144) 3 | 145) 2 | 146) 1 |
| 147) 4 | 148) 2 | 149) 3 | 150) 1 | | | | |

SAKSHI